…. ఈవారపు పెద గాథ ….

# రేడియో ప్రోగ్రాము

"రావు"

★

ప్రసాదరావు పట్నంలో ఒక పెద్ద ఇంజనీరింగు కంపెనీలో ఎలక్ట్రిక్ టెక్నీషియనుగా పని చేస్తున్నాడు. ఇచ్చిపెట్టినవాడే యింజనీరింగు చదువుతాడన్న సామెతనుబట్టి, నెలకు రెండువందల పైచిల్లర సంపాదించుకుంటున్నాడు. త్రిపురంలో ఒక చిన్న బంగాళా అద్దెకు తీసుకుని — తానూ, తల్లీ అందులో హాయిగా కాలక్షేపం చేస్తున్నారు. ఉద్వాహయోగం యింకా లేనందున కాబోలు అతనికి యింకా పెళ్లి కాలేదు. వయస్సు యిరవైరెండే అవడంచేత యింకా ఏమీ మించిపోలేదన్న దృష్టితో వున్నాడు. తల్లి యెన్నిసార్లు ప్రోద్బలం చేసినా 'పోనీలెమ్మా; ఏం తొందర' అంటూ ఆమె మాట లెక్కచేయనట్లే సమాధానం చెప్పేవాడు. అతను ఎవ్వరితోనూ ఎక్కువసంబంధం పెట్టుకోడు. తానేమో, తనపనేమో! ఇంట్లో వున్నంతసేపూ అతను మరో వ్యాపకం పెట్టుకోక తమ కాంపౌండులోవున్న పూలమొక్కలనీ, వాటినీ చూసుకోవడం, వృక్షశాస్త్రాన్నిగురించిన పత్రికలు చదవడం, గ్రంథాలు పరిశీలించడం, పత్రికలకి వ్రాయడం — యిలాంటి పనుల్లోనే మునిగి వుంటాడు. ఒక ఎలెక్ట్రికల్ ఇంజనీరు వృక్షశాస్త్ర పరిశోధన చెయ్యడమేమిటంటూ మీకు ఆశ్చర్యం కలుగుతుందేమో! అక్కర్లేదు. సైంటిస్టులు ఆర్టిస్టులుగా మారడం, ఎడ్వొకేట్లు కవిత్వంలోకి దిగడం, డాక్టర్లు రాజనీతిశాస్త్రం చదవడం — యిలాంటివి సాధారణమైన విషయాలే కాబటి మనం అట్టే వింతపడనక్కర్లేదు. ఇంతకీ ఎవరి యిష్టం వారిది!

ఉదయాన్నే లేవడం కాలకృత్యాలు తీర్చుకుని, కాఫీపానంచేసి కొంచెంసేపు తన పోర్టబుల్ రేడియోతో వినోదించడం, ఒక గంటసేపు వృక్షశాస్త్ర పరిశోధన సాగించడం, భోజనంచేసి ఆఫీసుకుపోవడం అతని దినకృత్యాల్లోని ప్రథమ భాగం! ఆఫీసునుంచి రావడం ఆవేషం తీసివేసి ముఖప్రక్షాళనంచేసి, కాఫీ తాగి, పూలతోట పనికి దిగి కాలంగడపడమూ, తర్వాత రేడియోతో వినోదించడం, భోంచేసి గ్రంథకాలక్షేపంచేసి పడుకోవడం చరమభాగం!

ప్రసాదరావున్న కుటీరానికి పక్కనే అలాంటిదే మరో గృహంవుంది. దానికి ఒక చిన్న పెరడూ, కొన్ని పూలమొక్కలూ వున్నాయి. అంతకుముందు ఆ యింట్లో కాపరంవుండినవాళ్లకి వాటి విషయంలో ఏలాటి శ్రద్ధా లేకపోయింది; కాని యీ మధ్య వచ్చినవాళ్లుమాత్రం ఆ మొక్కలవిషయంలో శ్రద్ధతీసుకున్నట్టు కనబడుతుంది. ఆయింట్లోవున్న ఒక అమ్మాయి ప్రతినిత్యమూ సాయంత్రం వాటి సంరక్షణలో మునిగివుండేది. ప్రతిరోజూ ప్రసాదరావు వృక్షపరిశోధనానికి వచ్చే సమయానికి స్వర్ణలతకూడా వృక్షసేవనంలో నిమగ్నయైవుండేది. ఈ రెండుతోటలకీ నడుమ ఒక పొట్టిగోడమాత్రం అడ్డు అంచేత ఒకరినొకరు చూడడానికి బాగా అవకాశంవుంది. కాని ఆ అమ్మాయిమాత్రం యిగతలి తోటలో మనిషి అలికిడివున్నదని తెలిస్తే తలవంచుకుని తనపని పూర్తిచేసుకుని వెళ్లిపొయ్యేది. ప్రసాదరావుమాత్రం ఆమెకు తెలీకుండా — జంకుతూ అయినా ఆ అమ్మాయిని చూడ్డానికి ప్రయత్నించేవాడు — చూచేవాడుకూడాను, అప్పుడప్పుడు.



1½ అణాతో
నొప్పులూ, జలుబులూ
పోతాయి
మనల్ని నిత్యము బాధపెట్టే జబ్బులు, జలుబులు, పోట్లు, నొప్పులు—వీటినుండి అందరికీ విమోచన—ఇదే లక్షలకొలది జనులకు 'ఆస్ప్రో' చేసేమేలు. 'ఆస్ప్రో' మీకు సేవ చేయనీయండి—అది మీకు ఆరోగ్య మీయనియ్యండి—అది మిమ్ము రక్షించనియ్యండి. మీకు అతి సమీపంగా ఉండే మందుల వ్యాపారస్తునివద్ద 'ఆస్ప్రో' బిళ్లలు దొరుకుతాయి. మీకు జలుబుచేస్తే, రాత్రి పడుకొనేటప్పుడు రెండు బిళ్లలు కొంచెము నీళ్లతో పుచ్చుకొండి. మీకు వెంటనే ప్రశాంతమైన సుఖనిద్ర కలుగుతుంది చాలా సందర్భాలలో, తెల్లవారేటప్పటికి మీరు తిరిగి ఆరోగ్యంగా ఉంటారు. 'ఆస్ప్రో' జ్వరాన్ని తగ్గించి, నొప్పులను, ఒణుకును శమింపజేస్తుంది అది ఈ విధంగా, ప్రపంచములో అత్యుత్తమనివారణ శక్తియైన ప్రకృతికి మిమ్ము ఆరోగ్యవంతులుగా చేయడానికి అత్యావశ్యకమైన అవకాశాన్ని ఇస్తుంది కనుక, బాధపడకండి
'ఆస్ప్రో'
యును, ప్రకృతియును
మిమ్ము తప్పక కాపాడును
దీనిని మీరు చదవగలరుగదా-
చదువలేనివారికి 'ఆస్ప్రో' నుగురించి చెప్పి సాయపడండి
3 బిళ్లలు అ 1½ లు
30 బిళ్లలు అ 15 లు
మోతాదు 1 నుంచి 3 బిళ్లలు
ASPRO
30 TABLETS As 15
DIRECTIONS WITHIN
క్రింది బాధల హరించి హాయి కలిగించుటకు 'ఆస్ప్రో' సాయపడును
నరముల ప్రయాస, తలనొప్పి, వీపునొప్పి, కీళ్లనొప్పులు, పట్లు, పంటి నొప్పి, నిద్రరాకపోవడము, నరముల మంటలు, జలుబులు గొంతు వ్యాధు
సురక్షితమైనది—ఖచ్చితమైనది—నిష్కర్షగా పనిచేయగలది.

... వచ్చిన ఆ కుటుంబం ... ఒక సారి వాళ్ళ అమ్మగారే రావుతో చెప్పింది. కొత్త వాళ్ళతో పరిచయానికి ఆడవాళ్ళూ, అందులో మా వయసువున్నవాళ్ళూ అన్నివిధాలా తగివుంటారు. ఆ యింట్లో వుండేది తల్లీ, కూతుళ్ళిద్దరేనట! ఆ తల్లికి ఆ కూతురొక్కర్తేనట! కొంత భూవసతీ, నగదూ వున్నవాళ్ళట! గౌరవమైన కుటుంబమట! ఆ అమ్మాయి చదువుకోసం పట్నం కాపురం పెట్టేరట నాలుగేళ్ళకిందట. ఇప్పుడా స్వర్ణలత ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతున్నదట! వచ్చిన నాలుగేళ్ళకీ నాలుగిళ్ళు తిరిగి చివరికి యిక్కడ చేరుకున్నారట! అద్దె యెక్కువైనా పైవాళ్ళ పోరు భరించలేక—ప్రత్యేక గృహాన్నే తీసుకున్నారట! తమలాగే

వెనక ఆ యింట్లో కాపురమున్నవాళ్ళు ఖాళీ చేసి వెళ్ళిపోయేటప్పుడు యిల్లు నానాపాడూ చేసి పోయారు. ఒకరోజు యేకారణంచేతో లైట్లు అకస్మాత్తుగా ఆరిపోవడంచేత—ఆ సంగతిని తెలుసుకుని—సరిచెయ్యడానికి ప్రసాదరావు ఆ యింటిలోకి వెళ్ళవలసివచ్చింది. తన కృత్యాన్ని నెరవేర్చి అతను స్వర్ణలత తల్లి తెలుపుతూవున్న కృతజ్ఞతనైనా పూర్తిగా గ్రహించకుండా వచ్చేశాడు. అంత మొగమాటం అతనికి!

స్వర్ణలతతో పరిచయం కలగజేసుకోవాలనీ, ఆమెతో ప్రసంగించి తనను ఆమె ప్రేమించేటట్టు చెయ్యాలనీ, ఆమె తనకు దక్కకపోతే తన జీవితమే వ్యర్థమనీ—యిలాగే యేవేవో ఆలోచనలు ప్రసాదరావుకి కలుగుతూవుండేవి. కాని ఆమెవేపన్నా సాహసించి చూడడానికి జంకే యితను ఆ విషయంలో ఎలా కృతార్థుడు కాగలడో తెలియదు.

## ౨

ఆనాడుమాత్రం అతను స్వర్ణలతతో కొద్దిగా సంభాషించడమనేది జరిగింది.

తమ తోటలోని మాలతీపందిరి బాగులేక పోగా, దాన్ని సరిచెయ్యడానికని అతను కత్తీ, సుత్తీ, తీగెలూ మున్నగువాటితో పెరట్లో ప్రవేశించాడు. ఒక మడతకుర్చీ పందిరిపక్కవేసి, దానిమీదనుంచుని పందిరి కర్రలకు ఆయాభాగాల సాయాన్న సరిచేస్తూవున్నాడు. కొంత గట్టిగానే దెబ్బకొట్టి తనకు అందీ, అందకుండావున్న కర్రను సరిచెయ్యడంలో కొంచెం ముందుకితూగడంచేత, కుర్చీ ముందుకుపడిపోగా, దానితోపాటు అతనూ నేలమీద బోరగిలాపడ్డాడు.

పక్క పెరట్లో మొక్కలకి నీళ్లు పోస్తూవున్న స్వర్ణలత ఆ చప్పుడువిని గబగబా కాంపౌండు గోడదగ్గరికివచ్చి తొంగిచూసింది. అప్పటికి ప్రసాదరావులేచి, చొక్కా అవీ దులుపుకుంటున్నాడు. ఆమె జాలిగా చూస్తూ "పాపం! గట్టి దెబ్బే తగిలిందికాబోలు!" అంది.

'లే'దంటూ తలతిప్పుతూ ప్రసాదరావు 'ఇంత స్వల్పానికే దెబ్బలు తగుల్చుకుంటే యెల్లాగ?' అన్నాడు.

ఎన్నాళ్ళనుంచో సమయం ఎదురుచూస్తూవున్న తనకి ఆమెతో మాట్లాడ్డానికి యీ పడిపోవడం మూలంగా మంచి అవకాశం కలిగింది. అలా జరగడం తనకి మంచి అదృష్టమని అతను అనుకొన్నాడు, కాని ఆమీద ఏం మాట్లాడాలో అతనికే తోచలేదు. అతనుగొంతుక సవరించుకుని 'యిప్పుడు లైట్లూ అవీ వెలగడంలో మరేమీ యిబ్బంది లేదనుకుంటాను' అన్నాడు.

'మీ దయవల్ల ఆబాధ తప్పిపోయింది. ఇంతదాకా దివ్యంగా వెలుగుతున్నాయి' అని ఆ అమ్మాయి బదులు చెప్పింది.

ఆమీద మరేమి మాట్లాడాలో అతనికితోచడం లేదు. ఒక నిమిషం ఆలోచించి 'మీ అమ్మగారి దగ్గు యిప్పుడు కాస్త నయంగావున్నాదనుకుంటాను' అన్నాడు. ఆమె దగ్గుతో రాత్రులు బాధ పడుతూవుండడం ప్రసాదరావుకి తెలుసును. ఏమంటే ఆమూలంగా అతనికీ నిద్రాభంగం అయ్యేది.

'యిప్పుడు మందు కొంతగుణంచేస్తున్నట్టు కనిపిస్తున్నది. అంచేత మీకుకూడా ఎక్కువ నిద్రాభంగం కలగడం లేదనుకుంటాను' అని నవ్వుతూనే అంది స్వర్ణలత.

స్వర్ణలత కొత్తలోనే యింత చనువుగా సంభాషించడం ప్రసాదరావుకి గొప్ప ఆనందాన్ని కలిగించింది.

ఆరోజు మరేవిషయం మాట్లాడడానికీ అవకాశంలేదు. ఏ ప్రసంగంతెచ్చినా అసందర్భంగా కూడా వుంటుంది. అంచేత ఆరోజు మరేమీ సంభాషణ జరగడంలేదు.

ఆ తర్వాత ప్రతి సాయంకాలమూ వారిద్దరూ వృక్షసంరక్షణకు వచ్చినప్పుడు పరస్పరం చిరునవ్వులతో పలకరించుకునేవారు. ప్రసాదరావు తమ పెరట్లోని మంచి గులాబిపువ్వులని ఆమెకు బహూకరిస్తూ, ఏ మొక్కని ఎలా పెంచేదీ సంగ్రహంగా చెప్పేవాడు. స్వర్ణలత అతడిచ్చే పువ్వులని తీసుకోవడానికి మొదట్లో సంకోచించినా క్రమంగా—అతను పువ్వులు యివ్వని రోజున—ఎందుకివ్వలేదంటూ అడగడానిక్కూడా ధైర్యం కలిగేది ఆమెకి. పరిచయం ఎక్కువయినకొద్దీ ఆమెకు తనమీద ప్రేమకలిగే సూచనలుకూడా కనబడుతున్నందుకు ప్రసాదరావు చాలా సంతోషించాడు.

★

ప్రసాదరావు వృక్షశాస్త్ర పరిశోధనలని సాగించి, తత్ఫలితంగా కొన్ని వ్యాసాలు రాసి, పత్రికలకి పంపుతూ ఉండేవాడు. అందులో చాలా మట్టుకు ప్రభుత్వంవారి వ్యవసాయ పత్రికలోనే పడుతూ వుండేవి. అవి ఆ పత్రికాసంపాదకుడికి బాగా నచ్చి, ప్రసాదరావుమీద మంచి గౌరవం యేర్పడింది. ఒకటి రెండుసార్లు తను ప్రసాదరావుని పిలవగా, యింటికివచ్చి బోటానికల్ లేబరేటరీలాగున్న అతని పడకగదిని చూచి చాలా ఆశ్చర్యపడ్డాడు.

ఒకసారి వృక్షశాస్త్ర సంబంధంగా ఒక ఉపన్యాసం రేడియోద్వారా యివ్వవలసినదంటూ ఆ సంపాదకుడికి ఎ. ఐ. ఆర్. నుంచి ఆహ్వానం వచ్చింది. కాని యే కారణంచేతో పైధికారులు ఉపన్యాసం యివ్వడానికి అంగీకరించలేదు. అతను ఆ సంగతిని స్టేషన్ డైరక్టరుకి తెలియజేస్తూ, ఎ. ఐ. ఆర్. వారికి అభ్యంతరం లేకపోతే అన్నివిధాలా తనతో సమానుడ్ని ఏర్పాటు చేస్తానని తెలుపగా—ప్రసాదరావుకి రేడియోలో మాట్లాడడానికి ఛాన్సువచ్చింది. అతడు మాట్లాడవలసినది 'వేపచెట్టు'ని గురించి. ప్రోగ్రాముకు యింకా కొన్ని దినాలు అవకాశంవున్నందున అతను బాగా పరిశోధనలు చేస్తూ అనేక కొత్తవిషయాలు తన 'టాకు'కు మంచి 'మేటరు' సంపాదించుకున్నాడు.

నిర్ణీత సమయానికి ముందుగానే స్క్రిప్టుని ఎ.ఐ.ఆర్.కు పంపించేడు. దానికొక కాపీకూడా—ఎందుకన్నా మంచిదని, తన దగ్గిర వుంచుకున్నాడు. అది అప్రూవు అయినదనీ, ప్రసంగించే రోజున—ఒకటిన్నరగంట ముందుగా వస్తే ఒక రిహార్సల్ జరపడమగునని, ఆ తర్వాత టాక్ ఇవ్వవచ్చనీ రేడియో కార్యాలయాన్నుంచి జాబు వచ్చింది. దాని కతను బ్రహ్మానందభరితుడై పోయాడు.

౩

ప్రసాదరావు తాను రేడియోలో ప్రసంగించవలసిన రోజున ఆఫీసునుంచి ముందుగానే ఇంటికి వచ్చివేశాడు. ఎనిమిదిగంటలకి తన ప్రసంగం; ఆరుగంటలకే రేడియో స్టేషనుకి వెళ్లదలచుకుని, నాలుగున్నరకే యింటికి వచ్చాడు. అతను తమ పెరటిలోని తోటలోకి ఒకసారి వచ్చి తాను వ్రాసిన వ్యాసాన్ని—ఒకసారి పచారు చేస్తూ చదువుకుంటూ వుండగా పొరుగునవున్న తోటలో స్వర్ణలత చెట్లకు నీళ్లుపొయ్యడానికి వచ్చింది.

చదవడం పూర్తిచేసుకుని ప్రసాదరావు గబగబా లోపలికి పోతూవుండగా అతనికి మాతో చెప్పనన్నా లేదే అనే కోకిలస్వరం వినబడి వెనక్కి వచ్చాడు అతడు.

స్వర్ణలత మందడి గోడపక్కనే నిల్చునివుంది. పరిచయం కొంతవున్నా ప్రసంగాల్లోకి ఆమే మొదట దిగడానికి అదే ప్రథమం.

ప్రసాదరావు చిరునవ్వుతో "ఏమిటీ?" అనే ప్రశ్నను సూచించే చూపులతో ఆమె వైపు చూశాడు.

'ఈరోజు రాత్రి మీరు రేడియోలో మాటలాడతారటగా! ఈ ఉదయం పేపరులో ఆ సంగతి చూచి చాలా ఆశ్చర్యమూ, ఆనందమూ కలిగాయి నాకు.'

'..దో పెద్ద విశేషం కాదు; వేప చెట్టును గురించిన ప్రసంగం యెవరిక్కావాలేమిటి? ఏదో నన్ను నిర్బంధిస్తే వొప్పుకోవలసివచ్చింది గాని' అంటూ ఆ విషయంలో తనకేమీన్ని ఉత్సాహం లేనట్లు చెప్పాడు, మనస్సు లోలోపలనుంచీ తహతహపడుతున్నా కూడా.

'విషయం గురించి కాదు; మీరు మాట్లాడుతున్నారుగదా అని సంతోషం!' అందరూ ఈ ప్రసంగం విన్నాక మిమ్మల్ని పొగుడుతుంటే, మీ పొరుగున ఉన్న మాకు సంతోషం కాదూ?' అన్నాది ఆమె.

అయితే — మీ యింట్లో రేడియో లేదనుకుం టాను. ఇష్టమయితే...' అని అంటూవుండగానే ఆమె

'అందుకోసమే విచారిస్తున్నాను; ఎక్కడికి వెళ్ళడేమో? అంటూ' అన్నది.

'ఎక్కడికీ వెళ్ళక్కరలేదు. మీ యింట్లో కూర్చునే వినొచ్చును. నాదగ్గర పోర్టబుల్ సెట్టు వుంది కదూ! అది మీ యింట్లో పెడతాను. ఆ సమయానికి వినవచ్చు' అన్నాడు ప్రసాదరావు.

తరవాత అయిదు నిమిషాలకి అతను తన రేడియో సెట్టుతో ప్రత్యక్షమయాడు. కేవలం ప్రాచీన పద్ధతుల్లో మెలిగిన స్వర్ణలత తల్లికి యిలాంటివేమీ అర్థమూ కావు; అలాంటివాటి మీద ఆమెకి గౌరవమూ లేదు. అలాటివన్నీ ఒక మాదిరి భూతాలని ఆమె నమ్మకం. అయినా కోరి సెట్టును తెచ్చిన తగువనిషిని చిన్నబుచ్చడం యిష్టములేక ఆమె ముభావంగా వుండిపోయింది. ప్రసాదరావు ఒక టేబిలుమీద దాన్ని వుంచి ఎలెక్ట్రిక్ వైరును దానికి కనెక్టుచేసి, ఎలా ట్యూను చెయ్యవలసినది స్వర్ణలతకు తెలిపి వెళ్ళిపోయాడు.

మొదట అనుకోని యీ యేర్పాట్లవల్ల రేడియో స్టేషనుకు వెళ్ళడానికి ప్రసాదరావుకి కొంచెం ఆలస్యమైంది. ఆలస్యం అని అతను అనుకున్నాడేగాని, సమంగా టయిముకే అక్కడికి చేరుకున్నాడు. అక్కడి ఉద్యోగులూ, వారూ ఎవరిపనిలో వారు హడావిడిగా వుండడంచేత యితని రాకను అరగంటదాకా ఎవ్వరూ గుర్తించనే లేదు. తరవాత ఈ సెక్షను ప్రోగ్రాములకి సంబంధించిన ఉద్యోగి ఒక స్టూడియోలోకి ప్రసాదరావుని తీసుకువెళ్ళి 'మైక్'కు ఎదురుగా ఒక కుర్చీలో కూచోపెట్టి స్క్రిప్టుని చేతికి అందిచ్చాడు.

'చూడండీ! మీ ఎదటిగోడమీద, ఆ ఎర్ర లైటు పడినవెంటనే మీ 'టాకు'ను గురించి ఇంట్రడక్షను యిస్తాము. ఆ తర్వాత మీరు చదవడానికి ప్రారంభించాలి!

..............

'అలా మైకుకి అడ్డంగా కాగితాలు వుంచబోకండి...అలా ముందుకి వంగనక్కర్లేదు. అలా నరాలు బిగబట్టి చదవక్కరలేదు. పెద్దగానూ చదవనక్కరలేదు. మామూలుగా — యింట్లో

## సహపాఠులు



"జలజాక్షమ్మమ్మా! నిన్న నేను స్కూలుకి రాలేదు, మన క్లాసులో నిన్న జరిగిన పాఠాల తాలూకు నోట్సు ఒక్కసారి యివ్వవూ. చూసి వ్రాసుకొంటాను!"

---

ఏదన్నా చదువుతున్న ధోరణిలోనే చదవండి. మధ్యమధ్య గొంతుక సవరించుకోడంగాని, దగ్గడంకాని కూడదు. చదివిన కాగితాలను మెల్లగా జారవిడవాలి; ఏమాత్రమూ చప్పుడు కాకూడదు.'

ఇలాంటి సలహాలను ముందుఇచ్చి ఆయన 'రెడీ' ఎర్రలైటును వెలిగించాడు. ప్రసాదరావు నియమిత కాలానికి సరిగ్గా తనపఠనకార్యాన్ని పూర్తిచేశాడు.

ఇంతకీ యిది రిహార్సేల్సు, ఇంకా అసలు ప్రోగ్రాముకి అరగంటకు పైగా టైముంది. ప్రక్క స్టూడియోలో యితని ప్రసంగం ఎలాగున్నదీ పరిశీలిస్తున్న మరో వుద్యోగి ప్రసారం బాగానే వున్నదనీ, టోను మైకుకు సరిగ్గా కుదిరిందనీ చెప్పి, ప్రకాశరావుకి ఉత్సాహాన్ని కలిగించాడు.

యథాసమయానికి తన వేపచెట్టునుగూర్చిన ప్రసంగాన్ని ప్రసాదరావు బ్రాడ్కాస్టు చేసి, స్టూడియోలోంచి బయటపడ్డాడు తనప్రసంగాన్ని విన్నవారందరూ తనని అభినందిస్తారని అనుకుంటూ, అక్కడున్న నలుగురివేపూ చూశాడుగాని, ఎవ్వరూ ఏమీ మాటలాడలేదు. ప్రసాదరావుకి కొంత నిరుత్సాహమనిపించింది. అయినా 'తన పనేదో పూర్తయింది; తక్కినవారితో తనకేం పని?'

అని తృప్తిపడి, ఆఫీసులో ఇచ్చిన చెక్కుని జేబులో పెట్టుకొని యింటిదారిపట్టాడు. తన్నుచూసి, స్వర్ణలత అభినందిస్తుందని ఎంతో ఉత్సాహంతో బరబరా నడిచాడు.

౪

ఏడున్నరనుంచీ స్వర్ణలతకి రేడియోమీదే దృష్టి. సమయం మించిపోతే మరి ప్రసంగం వినడం పడదేమోనని ఆమె భయం. భయానికి తగ్గట్టుగానే వాళ్ళమ్మ ఏవేవో పనులు చెబుతూనే వున్నది. అవన్నీ నెరవేర్చుకుని వచ్చేసరికి సరిగ్గా రెండు నిమిషాలు తక్కువగా ఎనిమిదీ అయింది. వెంటనే తొందరగా ట్యూన్ చేసినది. బుర్రుమని వొకటే ధ్వని. తన తొందరపాటులో మెషిను పాడయిందో యేమో అని ఆమెకు దిగులు కూడా కలిగింది. నిమిషాలమీద నిమిషాలు గడిచిపోతూనే వున్నాయి; కాని ప్రసంగం వినబడలేదు. ఎనిమిదీ పది అయిపోయింది. అంతవరకే అతని ప్రసంగమున్నూ. ఆమె యేడుపుమొగంతో రేడియో కట్టిపెట్టింది.

"ఎంతో ఆప్యాయంగా రేడియోసెట్టు ఇచ్చిన ప్రసాదరావుగారితో 'ప్రసంగం ఎలా వున్నా'దని అడిగితే ఏమి చెప్పను? నా మూలాన్నే ఆ సెట్టు పాడయిందో ఏమిటో? ఎంత నష్టమో? ఏమో? తెలియని యంత్రాన్ని ఉపయోగించడం ఎంత పొరపాటు? ఇంతకీ ఎరువుసొమ్ము తీసికోవడం చాలా పొరపాటు! నాయీ పనికి అతను ఎంత కష్టపడతాడో యేమిటో, మనుష్యులో."

ఆమె యిలాంటి ఆలోచనలతో ఒకగంటసేపు కాలం గడిపింది. తల్లి భోజనానికి పిలుస్తే ఏదో విధిలేక రెండు మెతుకులు ఎంగిలిపడింది.

రాత్రి తొమ్మిదిన్నరకల్లా ప్రసాదరావు తన రేడియోసెట్టు తీసుకోవడానికీ, తన ప్రసంగమెల్లా ఉన్నదీ కనుక్కోవడానికీ వాళ్ళయింటికి వచ్చాడు.

అతడ్ని కొంచెందూరంనుంచే చూస్తే స్వర్ణలత లేని ఆనందాన్నీ, చిర్నవ్వునూ తెచ్చుకుంటూ కూర్చోవడానికి ఒకకుర్చీ చూపింది.

'నా ప్రసంగం ఎలా ఉన్నా దేమిటి?'

'చాలా అద్భుతంగా వుంది. ఇలాంటి ప్రసంగాన్ని యిదివరకెన్నడూ వినలేదు. వేపచెట్టును గురించి యింత డిటెయిల్డుగా ఎవ్వరూ చెప్పలేరు. చాలా......"

'వెధవ టైము లిమిటు! పదినిమిషాలే యిచ్చారు. నేను సంగ్రహించిన విషయంమీద అర్ధగంటసేపన్నా ప్రసంగించగలను. నా స్క్రిప్టులో చాలా పేజీలు రేడియోవాళ్లు తగ్గించేశారు, టైము ఎడ్జస్టు చేసుకోవడానికంటూ.'

'మీ అద్భుతప్రసంగాన్ని వినే అవకాశం కలిగించినందులకు చాలా థాంక్స్! ఇంకా యిలాటి అవకాశాలున్నప్పుడు నన్ను మరచిపోకుండా ఆ ప్రసంగం వినే భాగ్యం కలిగించాలంటూ ప్రార్థన.'

'స్వర్ణా! నువ్విప్పుడు చాలా చమత్కారాలు నేర్చుకున్నావు! నా ప్రసంగంకన్నా, నీ మాటలే చాలా అద్భుతంగా వుండేటట్టుందే!'

ఆమె తలవంచుకుని నుంచుంది.

'నా ప్రసంగాలు వినడంలో నువ్వు చూపుతున్న ఆతురతకి చాలా థాంక్స్! నువ్వు నామీద కనబరుస్తున్న యీ అభిమానానికీ, ప్రేమకీ నేను ఎప్పటికీ ఋణపడివుంటాను.'

ఆమె కొంచెం వాడియైన చూపులని అతని పైకి ప్రసరింపజేస్తుంది.

'నేనెంతకాలంనుంచో నిన్ను ప్రేమిస్తున్నాను. నా ప్రేమ వ్యర్థమైపోతుందేమోనని ఇన్నాళ్ళూ అనుమానిస్తున్నాను. నేటితో నా సందేహం తీరిపోయింది' అంటూ అతను ఆమె హస్తాన్ని గ్రహించాడు.

'అదిగో! అమ్మ వస్తున్నట్టుంది' అంటూ ఆమె చెయ్యి విదిలించుకుంది.

... ... ...

ఆ మర్నాడు ఉదయం వార్తాపత్రికల్లో యీ క్రిందిసమాచారం పడింది.

'తాత్కాలికంగా రేడియోయంత్రం ప్రతిష్టంభనవల్ల నిన్నరాత్రి ఎనిమిదిగంటలనుండీ పదినిమిషాలపాటు ప్రసారంకూడా ప్రతిష్టంభించింది. ఈ విషయంలో శ్రోతలు రేడియోనిలయంవారిని మన్నించాలని ప్రార్థన.'

ఈ వార్తను చదువుకొన్న ప్రసాదరావూ, స్వర్ణా ఏమనుకొని వుంటారో, ఎవరికి తెలుసు?

(ఆంగ్లకథని అనుసరించి)

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras
and published by V. KALIDAS, at 15 Thambu Chetty Street, Madras
Editor. V. KALIDAS, Associate Editors · Andra Seshagiri Rao B.A Mudda Viswanadham